క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గ్యామా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, జెడ్పీటీసీ, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

23న గరిడేపల్లిలో..

గరిడేపల్లి : గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 23వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వనజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరారు.

శివుని విగ్రహం కొనుగోలుకు విరాళం



విరాళం అందజేస్తున్న ఉపేందర్

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శివుని ఉత్సవ విగ్రహ ఏర్పాటుకు గురువారం అదే గ్రామానికి చెందిన కుక్కడపు ఉపేందర్, నాగజ్యోతి దంపతులు రూ.61,116లు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలంపల్లి వెంకటేశ్వర్లు, రామిని శ్రీరామ్‌రెడ్డి, సోమ వీరయ్య, పసుపులేటి వినయ్‌వర్ధన్, కాసాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన అమరబోయిన కామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం అతని బాల్య స్నేహితులు ఇంద్రబాబు, అంజి, యోహాన్, నాగుల్ మీరా, నాగ శేషు, నాగరాజు, వెంకన్నలు మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం, నగదు అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, కళ్యాణ్, నాగేశ్వరరావు, అశోక్‌కుమార్, రవి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో..

పట్టణంలోని గోవిందపురంలో ఇటీవల మృతి చెందిన నిరుపేద చింతమల నారమ్మ కుటుంబసభ్యులకు ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు రూ.50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు సులువ శ్రీను, రవీందర్, చందు, లక్ష్మణ్, శివ, సందీప్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకారం



విరాళం అందజేస్తున్న దాతలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కట్టా రవితేజ తన తండ్రి కట్టా సత్యనారాయణ జ్ఞాపకార్థం బంధువులు చావా వీరభద్రరావు, గోపరాజు ద్వారా రూ. 25 వేల విరాళాన్ని ఎస్ఐ కట్టా వెంకటరెడ్డికి అందజేశారు. వారి వెంట పలువురు గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

వీధి వ్యాపారస్తులకు సహకరించాలి



ఎస్ఐని సన్మానిస్తున్న వీధి వ్యాపారస్తులు

కోదాడరూరల్ : వీధి వ్యాపారులకు పోలీసులు సహకరించాలని టీఆర్ఎస్ కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.నయీం కోరారు. ఈమేరకు గురువారం ట్రాఫిక్ ఎస్ఐ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని వీధుల వెంట వ్యాపారం చేసుకునే వారందరూ పేదవారేనని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ మాట్లాడుతూ.. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని రోడ్డుపైకొచ్చి వ్యాపారాలు చేస్తే కఠినచర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ట్రాఫిక్ ఎస్ఐగా విధుల్లో చేరిన రాంబాబును వారు సన్మానించారు. కార్యక్రమంలో పండ్ల వ్యాపారస్తుల సంఘం కార్యదర్శి బాబు, కోశాధికారి బషీర్, శేషు, సలీమా, మున్ని, కరుణ, నరసింహారావు ఉన్నారు.

రక్తదానంతో ప్రాణం కాపాడొచ్చు

హుజూర్‌నగర్ : రక్తదానంతో ప్రాణం కాపాడొచ్చని డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు అన్నారు. పట్టణానికి చెందిన బాలింత శిరీషకు రక్తం అవసరం కావడంతో ట్రస్ట్ సభ్యుడు బోయిళ్ల రాజు గురువారం ఓ ఆస్పత్రిలో రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడారు. సభ్యులు రాజేష్, నవీన్ ఉన్నారు.

అంధత్వ రహిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం

- కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



కోదాడలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



హుజూర్‌నగర్ : కంటి వెలుగు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



పాలకవీడు : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, వైద్యులు



కోదాడరూరల్ : కొమరబండలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



మునగాల : రేపాలలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బిందు



మోతె : ఉర్లుగొండలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ పుల్లారావు, అధికారులు

కోదాడరూరల్ : అంధత్వ రహిత రాష్ట్రమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని అడ్లూరు, కొమరబండలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదరికంతో కంటి వైద్య పరీక్షలు చేయించుకోలేని వారు అంధకారంలో ఉండొద్దనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేయబడతాయని, శస్త్ర చికిత్సలు కూడా చేస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన కంటి పరీక్ష చేయించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీఓ కిషోర్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, కౌన్సిలర్ మామిడి పద్మావతి, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావు, డాక్టర్‌లు కల్యాణ్‌చక్రవర్తి, ధర్మతేజ పాల్గొన్నారు.

కోదాడ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం, భవానీనగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బంకా వీరేంద్రనాథ్, కౌన్సిలర్ ప్రసన్న లక్ష్మి, ఇర్ల రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

వల్లాపురంలో..

నడిగూడెం : మండలంలోని వల్లాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు తంగెళ్ల వాసు, డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ బాణాల కవిత, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, వైద్యాధికారులు డాక్టర్.లక్ష్మీప్రసన్న, డాక్టర్.అనిత, సర్పంచ్ చంద్రయ్య, ఎంపీటీసీ నర్సిరెడ్డి, ఎంపీఓ ఎర్ర.లింగారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

హుజూర్‌నగర్ : తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని, మన పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో రెండవ విడత కంటి వెలుగును ఆయన ప్రారంభించి, కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. తెలంగాణలో అమలు చేస్తున్న కంటి వెలుగును నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారి రాష్ట్రాలలో అమలుకు శ్రీకారం చుట్టారని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వెంకారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరవి, వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, తహసీల్దార్ దామోదర్‌రావు, మండల వైద్యాధికారి పుష్పలత, డాక్టర్లు సుష్మ, సృజన, ఆప్తమాలజిస్టులు మల్లిక, జయంతి, క్యాంప్ ఇన్‌చార్జ్‌లు ప్రభాకర్, రామకృష్ణ, కౌన్సిలర్లు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం మండలంలో..

చింతలపాలెం, కిష్టాపురంలలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కె.వెంకటరెడ్డి, జెడ్పీటీసీ చంద్రకళ సైదిరెడ్డి గురువారం ప్రారంభించారు. తహసీల్దార్ వాజీద్‌అలీ, ఎంపీడీఓ గ్యామా, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, డాక్టర్ సతీష్‌రెడ్డి, ఆప్తమాలజిస్టులు నరేష్, సూపర్‌వైజర్లు లక్ష్మి, గోవిందమ్మ, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, మున్సిపాలిటీలోని 5వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించుకున్నవారికి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మండల కంటి వెలుగు స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, కమిషనర్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి నాగిని, కౌన్సిలర్లు అలక సరితాసైదిరెడ్డి, బాణోతు లలిత, వేమూరి నాగవేణి, కుంకు సులోచన, సాయిరాం, బాషా, సూపర్‌వైజర్ శ్యాంసుందర్‌రెడ్డి, ఆశ వర్కర్లు, ఆర్పీలు, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

పెంచికల్‌దిన్నలో..

మండలంలోని పెంచికల్‌దిన్నలో ఇకసాని కృష్ణకుమారీ ట్రస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి ఎస్.యాదయ్య, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మండల కంటి వెలుగు ప్రత్యేక అధికారి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకర వాణి, ఎంపీటీసీ లింగయ్య, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, వైద్యాధికారులు సీతామహాలక్ష్మి, అఖిల్, సర్పంచ్‌లు పల్లెపంగ నాగరాజు, గంటా మల్లారెడ్డి, వాడపల్లి రమణనగేష్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులున్నారు.

అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

గరిడేపల్లి : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం గరిడేపల్లి, పొనుగోడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీఓ వనజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కండియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు సీతారాంరెడ్డి, జోగు సరోజనిపిచ్చిరెడ్డి, ఎంపీటీసీలు స్వప్న, రామ్, సైదులు, వెంకటరమణ, ప్రధాని సైదులు, వైద్యాధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

కంటిచూపు సమస్యకు స్వస్తి

పాలకవీడు : కంటి వెలుగు కార్యక్రమంతో కంటిచూపు సమస్యకు స్వస్తి పలకాలని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపును ఆయన సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మితో కలిసి ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమ జిల్లా అధికారిణి డాక్టర్ సాహితి మాట్లాడుతూ.. ఈ నెల 25 వరకు మండల కేంద్రంలోని కంటి వెలుగు క్యాంపు కొనసాగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీటీసీ ఉపేందర్, వైద్యులు కె.రాంప్రసాద్, ప్రణీత, సూపర్‌వైజర్ జయమ్మ, ఏఎన్ఎం సుశీల, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొట్టె పద్మ సైదేశ్వరరావు కోరారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎస్ఐ.సురేష్ యాదవ్, జెడ్పీటీసీ పద్మగోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మునగాల : కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఎలక బిందు కోరారు. గురువారం మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఎల్ల శ్రీశైలం, జిల్లా ప్రోగ్రాం అధికారి డా.నాజియా, క్యాంపు స్పెషల్ అధికారి సంతోష్‌కుమార్, ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, సర్పంచ్ పల్లి రమణ, కార్యదర్శులు బ్రహ్మారెడ్డి, సత్యనారాయణ, బి.నరసయ్య, ఎం.సత్యం, ఎంపీటీసీ మోహన్, కంటివెలుగు క్యాంపు మెడికల్ ఆఫీసర్ బి.వైష్ణవి, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, వినోద, హెల్త్ అసిస్టెంట్ లింగం రామకృష్ణ, లింగయ్య తదితరులున్నారు

గణపవరంలో..

మండలంలోని గణపవరంలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ కొండపల్లి విజయమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జి.తిరపయ్య, మండల పంచాయతీ అధికారి భూపాల్‌రెడ్డి, తహసీల్దార్ ఎస్.కృష్ణానాయక్, వైద్యాధికారులు డా.నజియా, రవీందర్, రవళి, కార్యదర్శి దేవిరెడ్డి వీరారెడ్డి, వైద్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మఠంపల్లి మండలంలో..

మఠంపల్లి : కంటివెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జెడ్పీటీసీ జగన్ నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ నాగేందర్ కోరారు. గురువారం మండలంలోని మట్టపల్లి, బోజ్యాతండా తదితర గ్రామాలలో కంటివెలుగు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాయాగౌడ్, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ అంజనేయులు, సర్పంచ్‌లు దాసరి విజయలక్ష్మివెంకటరమణ, విజయ, ఫణిభూషణ మంగాచార్యులు, అయ్యప్పాచార్యులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే వెలుగు

మోతె : ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే వెలుగని జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు ఉర్లుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి, ఎంపీఓ హరిసింగ్‌నాయక్, సర్పంచ్‌లు అనిత, మెట్టు అలివేలు, ఎంపీటీసీలు, సహకార బ్యాంక్ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, మండల ప్రత్యేకాధికారి మాధవరెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాజియా, డాక్టర్లు శివప్రసాద్, నాగరాజు పీహెచ్ఎన్ సీత, సూపర్‌వైజర్ కమలమ్మ తదితరులున్నారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు : కంటి వెలుగు పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు అన్నారు. గురువారం చిలుకూరు, బేతవోలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కంటి వెలుగు శిబిరాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో కంటి వెలుగు ప్రత్యేక అధికారులు అనసూర్య, శంకర్, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ పాండు యాదవ్, సర్పంచ్ చంద్రకళ నాగయ్య, కొడారు బాబు, సీహెచ్ఓ వినోద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, కార్యదర్శులు శోభన్‌బాబు, రామారావు, కంటి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అమరవరంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమరవరంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ గుజ్జుల సుజాతాఅంజిరెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. ఎంపీడీఓ శాంతకుమారి, మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత, ఎంపీఓ మౌలానా, ఏఎన్ఎం విజయ తదితరులున్నారు.



మేళ్లచెరువు : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కొట్టె పద్మ, తదితరులు



మఠంపల్లి : మట్టపల్లిలో కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, స్పెషల్ ఆఫీసర్లు



చిలుకూరులో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్



హుజూర్‌నగర్‌రూరల్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్

ఎస్పీ కోటిరెడ్డికి మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ



హనుమారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే, తదితరులు

మునగాల : మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన నంద్యాల కోటిరెడ్డి (వికారాబాద్ ఎస్పీ)ని గురువారం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. ఎస్పీ కోటిరెడ్డి తండ్రి హనుమారెడ్డి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. దీంతో మంత్రి జగదీశ్‌రెడ్డి.. హనుమారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. హనుమారెడ్డి మృతి బాధాకరమన్నారు. ఆయనవెంట కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఎంపీపీ ఎలక బిందు, సర్పంచ్ నంద్యాల విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, మండల నాయకులు కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి, ఎలక వెంకటరెడ్డి, ఎలక కవిత, ఉప్పల యుగంధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ



చిన్నారులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి

మోతె : మండల పరిధిలోని రాంపురంతండాకు చెందిన ఓర్సు రాయుడు, దేవి దంపతులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం నిర్వహించిన వారి దశదినకర్మకు కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి హాజరై వారి పిల్లలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనాథలైన ముగ్గురు పిల్లల చదువుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా బాధిత పిల్లలకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, కొర్ర రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మడు, సర్పంచ్ నాగునాయక్, బాలాజీనాయక్, రమేష్‌నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం



విద్యార్థులకు నగదు అందజేసిన అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి

నేరేడుచర్ల : మండలంలోని దాసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2021– 22 విద్యా సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అజయ్, కీర్తి, పవన్, ప్రవీణ్, నాగేశ్వరిలకు సర్వజ్ఞ ఫౌండేషన్ చైర్మన్ అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి ప్రోత్సాహకంగా రూ. 20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేరీలలిత, ఫౌండేషన్ సభ్యులు అన్నపురెడ్డి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



చిలుకూరు : చెన్నారిగూడెంలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బండ్ల ప్రశాంతి



నడిగూడెం : రామాపురంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ అనసూర్యమ్మ

చిలుకూరు : ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. గురువారం మండలంలోని చెన్నారిగూడెంలో పశువైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ వరకు జరిగే జంతు పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జంతు పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. కాగా 69 మంది రైతులకు చెందిన 93 పశువులకు వైద్యం అందజేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కమతం కొండలు, పశువైద్యాధికారులు వీరారెడ్డి, శ్రీనివాస్, వైద్య సిబ్బంది ఉపేందర్‌రావు, వీరబాబు, అశోక్, లక్ష్మీనారాయణ, గోవిందు పాల్గొన్నారు.

రామాపురంలో..

నడిగూడెం : ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గుజ్జ అనసూర్యమ్మ కోరారు. గురువారం రామాపురంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశవ్యాధి నివారణ శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాగా 171 గేదెలకు చికిత్స అందించారు. కార్యక్రమంలో మండల పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి.లఖిల, వైద్యాధికారులు మాడుపల్లి రవికుమార్, హరిత, వైద్య సిబ్బంది నర్సింహారావు, రాహుల్, కరుణాకర్‌రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం



లాల్‌లక్ష్మీపురంలో కేంద్ర పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గురువారం మండలంలోని లాల్‌లక్ష్మీపురంలో బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పార్తనబోయిన విజయ్‌కుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేదలకు వైద్య ఖర్చులకు రూ. 5 వేల నుంచి రూ. 5లక్షల వరకు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పగిడి శ్రీనివాస్, పవన్, సతీష్, సైదులు, నరేష్, సతీష్, నరేందర్, వెంకన్న, ఆంజనేయులు ఉన్నారు.

గ్రామీణ ప్రజలకు సేవలందించాలి

హుజూర్‌నగర్ : లయన్స్ క్లబ్ సభ్యులు సామాజిక సేవే లక్ష్యంగా పనిచేయాలని నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల లయన్స్ క్లబ్ గవర్నర్ తీగల మోహన్‌రావు అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన లయన్స్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు. ఇటీవల టీయూడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కోల నాగేశ్వరావును సన్మానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా రాంప్రసాద్, కోశాధికారిగా కె.నాగిరెడ్డి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డప్పు బృందానికి చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ చంద్రారెడ్డి

గరిడేపల్లి : మండలంలోని అప్పన్నపేట గ్రామంలో డప్పు నేర్చుకున్న మహిళలకు స్థానిక సర్పంచ్ యడవల్లి చంద్రారెడ్డి గురువారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలు పురుషులతో సమానంగా డప్పు నేర్చుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం మహిళలు సర్పంచ్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో డప్పు మాస్టర్ అమరవరపు సతీష్, వెంకటమ్మ, కల్పన, సుజాత, సంధ్య, స్రవంతి, స్వరూప, నాగమణి, రోష్టవి, కావ్య తదితరులున్నారు.

దొడ్డా నర్సయ్య సేవలు మరువలేనివి



దొడ్డా నర్సయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, కళాశాలల చైర్మన్లు, నాయకులు

చిలుకూరు : హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, దొడ్డా నర్సయ్య 24వ వర్ధంతిని గురువారం చిలుకూరు బాపూజీ శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిలుకూరు గ్రంథాలయం ఏర్పాటుకు దొడ్డా నర్సయ్య చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం దొడ్డా నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, సర్పంచ్ కొడారు బాబు, ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య, గ్రంథాలయం అధ్యక్ష, కార్యదర్శులు అంబాల వెంకటి, పిల్లుట్ల కృష్ణయ్య, ఎస్‌వీ కళాశాల చైర్మన్ ముత్తినేని సైదయ్య, ఎంస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య. గ్రామ పెద్దలు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి



ప్రమాణస్వీకారం చేస్తున్న వాసవి, వనితా క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : సామాజిక సేవలో వనిత, వాసవీ క్లబ్‌లు ముందుండాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యాంప్రసాద్ అన్నారు. గురువారం నేరేడుచర్లలోని ఎస్ఆర్‌కే అపార్ట్‌మెంట్‌లో వాసవీ, వనితా క్లబ్ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ గవర్నర్ వంగవీటి వెంట గురుమూర్తితో కలిసి వాసవీ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరేల్లి శ్రీలత, గుజ్జుల కోటేశ్వర్‌రావు, పాలిశెట్టి సంధ్య, కోశాధికారులు భాగ్యలక్ష్మి, పాలిశెట్టి అశోక్‌లతో ప్రమాణాస్వీకారం చేయించారు. అనంతరం ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరినె అరుణ్‌కుమారి, వాసవీ క్లబ్ డిస్ట్రిక్ క్యాబినేట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మీలు మాట్లాడుతూ.. వాసవీ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షుడు మురారి శెట్టి రమేష్, కందిబండ నర్మధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ సెక్రటరీ వీరేవల్లి సతీష్‌కుమార్, జోన్ చైర్మన్ భువనగిరి లావణ్య, రీజినల్ చైర్మన్ రాయపూడి భవాని, ఆర్య వైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు రాచకొండ రాంమోహన్‌రావు, పాల్వాయి రమేష్, వైస్ ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, రాచకొండ శ్రీనివాస్‌రావు, కందిబండ వాసంతి, కోటగిరి రామకృష్ణ, గోళ్ల సుధాకర్, కందిబండ శ్రీనివాస్‌రావు, అంజయ్య తదితరులున్నారు.